
అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 45 | శనివారం 28 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# అమరావతికి చట్టబద్ధత..
# ఏపీ శాసనసభ ఆమోదం

తీర్మాన ప్రతిని కేంద్రానికి పంపిన శాసనసభ

రాజధానికి రైతులు ఇచ్చింది భూములు కాదు రాష్ట్రానికి భవిష్యత్తు


అసెంబ్లీలో సీఎం చంద్రబాబు





**అమరావతి**

అమరావతికి చట్టబద్ధత కోసం కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానానికి ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా అమోదించింది. ఇందుకోసం శనివారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగానే విభజన చట్టం సెక్షన్--5(2)ను సవరించాలని కోరుతూ ఎట్ అమరావతి అనే పదాన్ని చేర్చాలంటూ అసెంబ్లీ తీర్మానం. సీఆర్డీఏ నోటిఫై చేసిన ప్రాంతాలకు కూడా రాజధాని పరిధి వర్తింప చేసేలా చట్ట సవరణ కోరుతూ తీర్మానం. రాజ్యసభ ఛైర్మన్, లోక్ సభ స్పీకర్, కేంద్ర హోమ్ మంత్రికి అమరావతిని రాజధానిగా చట్టబద్దత కోరుతూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పంపారు. అదేవిధంగా తీర్మానం కాపీలను కేంద్ర హోం కార్యదర్శి, ఏపీ సీఎస్ కు పంపిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణ బాధ్యతను పార్లమెంటు తీసుకుంటుందని ప్రధాని భరోసా ఇచ్చారు. రైతులు ఇచ్చింది భూములు కాదు రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చారు. సెల్ఫ్ సస్టైన్ ప్రాజెక్టుగా అమరావతి నిర్మితం అవుతుందని చెప్పాం.. అదే జరిగి తీరుతుంది. రాజధాని వల్ల ఏం - మిగతా 2లో





## మంచో ఫెర్రర్ విశాలా ఫెర్రర్ ను సన్మానించిన జేసీ ప్రభాకర్ రెడ్డి

### ఆర్డిటి సేవలు పేద ప్రజలకు వరం... తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 28**





ఆర్డిటి గత 50 సంవత్సరాలకు పైగా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఫెర్రర్ కుటుంబం పనిచేస్తున్నదని వారు ఇలాగే మరిన్ని కాలాలపాటు పేద ప్రజలకు సేవ చేయాలని తాడిపత్రి మాజీ శాసనసభ్యులు జేసీ ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు శనివారం అనంతపురం నగరంలోని ఆర్డిటి కార్యాలయానికి జెసి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున తాడిపత్రి నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలివచ్చారు ఇటీవల ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఫెర్రర్ కుటుంబానికి సంఘీభావం తెలవడానికి అనంతపురం కి చేరుకున్నారు ఈ సందర్భంగా మంచో ఫెర్రర్ విశాలా ఫెర్రర్ లను ఘనంగా సన్మానించారు పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి ఆర్డిటి కార్యాలయంలో జెసి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో సంబరాలు చేశారు జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపి ఆర్డిటికీ తోడుగా ఉన్నారని కేంద్రంతో మాట్లాడి ఆర్డిటికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకున్నారని వారికి ప్రత్యేకంగా జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారుఈ కార్యక్రమంలో మంచో ఫెర్రర్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ఆర్డిటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఆర్డిటికీ అన్ని వర్గాల ప్రజలు తోడుగా అండగా ఉన్నందుకు ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంచో ఫెర్రర్ అన్నారు శనివారం ఆర్డిటి ప్రధాన కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి మాజీ మేయర్ వసీం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ రిజ్వాన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు శంకర్ పెద్ద ఎత్తున అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాలు మంచో ఫెర్రర్ కు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

## జగన్ హయాంలోనే అమరావతిలో రోడ్ల నిర్మాణం జరిగింది

**(అంకుశం, అమరావతి, మార్చి 28):**



రాజధాని అమరావతిని చంద్రబాబు అప్పులకుప్పగా మార్చారని, కాంట్రాక్టర్ల దోపిడీ కోసం దీనిని ఒక 'ఏటీఎమ్'లా వాడుకుంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని మండిపడ్డారు. ఇప్పటివరకు ఖర్చు చేసిన రూ. 21 వేల కోట్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన చట్టబద్ధత తీర్మానం కేవలం ఒక 'డ్రామా' అని, శాసనమండలి ఆమోదం లేకుండా కేవలం అసెంబ్లీ తీర్మానంతో చట్టబద్ధత - మిగతా 2లో

## ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా కార్యాచరణ

### ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు.. 16 చోట్ల 1036 బస్సుల తనిఖీలు

### 236 బస్సులకు జరిమానాలు.. రవాణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**(అంకుశం, అమరావతి, మార్చి 28):**



రోడ్డు ప్రమాదాల నివారణకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నామని మంత్రి మడిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ప్రకటన విడుదల చేసారు. సరైన పత్రాలు లేని మోటార్ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్న నేపథ్యంలో రోడ్డు, హైవేస్, అగ్ని మాపకశాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నుంచి తనిఖీలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. 16 పాయింట్లలో కట్టుదిట్టమైన తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా టోల్‌ప్లాజాలు, వివిధ చెక్‌పోస్టులు చింతూరు పోలీస్ స్టేషన్, పలమనేరు, నరహరిపేట, జిలుగుమిల్లి, కత్తిపూడి, పుల్లూరు టోల్ ప్లాజా, సున్నిపెంట, చిలకల్లు టోల్ ప్లాజా, బడవ టోల్ ప్లాజా, సాగర్ టోల్ ప్లాజా, దాచేపల్లి టోల్ ప్లాజా, శ్రీకాళహస్తి టోల్గేట్, సూళ్లూరుపేట టోల్గేట్, కొడికొండ, పురుషోత్తపురం, సాలూరు బైపాస్ మొత్తం 16 పాయింట్లలో తనిఖీలు జరిగాయన్నారు. గురువారం సాయంత్రం నుంచి కొనసాగుతున్న డ్రైవ్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1036 బస్సులను తనిఖీ చేపట్టి, ఉల్లంఘనలు గుర్తించిన 236 బస్సులపై కేసులు నమోదు చేసి, పలమనేరులో 2 బస్సులను సీజ్ చేసి, నగదు జరిమానాలు విధించమని మంత్రి తెలిపారు. ప్రయాణికుల భద్రతను దష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణ కోసం కఠిన చర్యలు అమలు చేస్తామని ఇకనుండి విధిగా ప్రత్యేక డ్రైవ్లు నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రయాణికుల భద్రత కోసం భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

## అమరావతిపై జగన్ మాట మార్చారు: నారాయణ

అసెంబ్లీ సాక్షిగా అమరావతినే రాజధానిగా అంగీకరించిన జగన్... అధికారంలోకి వచ్చాక మాట మార్చి 'మూడు రాజధానుల' పేరుతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించారని మంత్రి నారాయణ మండిపడ్డారు. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో అమరావతి కోసం రైతులు 34 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ఇచ్చారని, కానీ గత ప్రభుత్వం వారి ఆశయాలను కాలరాసిందని విమర్శించారు. శివరామకృష్ణ కమిటీ రాజధాని ఎంపికను రాష్ట్రానికే వదిలేసిందని, దాని ఆధారంగానే అమరావతిని ఎంపిక చేశామని గుర్తుచేశారు. గతంలోనే రూ. 41,170 కోట్లతో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించినా, వైసీపీ ప్రభుత్వం వాటిని నిలిపివేసి రాష్ట్రానికి నష్టం చేకూర్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమరావతిని 9 ప్రత్యేక నగరాలు (జస్టిస్, మీడియా, హెల్త్ సిటీ వంటివి), 23 టౌన్‌షిప్‌లతో ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. నిలిచిపోయిన భవనాల నాణ్యతను పరిశీలించి, పనులను అత్యంత వేగంగా పూర్తి చేస్తామని నారాయణ స్పష్టం చేశారు.



# భారత్, చైనా కఠోర శ్రమ వల్లే అద్భుతమైన అభివృద్ధి

భారత్– చైనా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు డ్రాగన్? రాయబారి షు ఫీహాంగ్. గత కొన్ని దశాబ్దాలుగా భారత్, చైనా సాధించిన అద్భుతమైన అభివృద్ధి ఇతరుల దయ వల్ల కాదని, వారి కఠోర శ్రమ వల్లేనని వెల్లడించారు. బీజింగ్ ఆర్థిక ఎదుగుదలకు బయటి శక్తులే కారణమన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. అమెరికా ఉప విదేశాంగ మంత్రి క్రిస్టోఫర్ లాండౌ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన ఈ మేరకు స్పందించారు. గతంలో చైనాకు అమెరికా అందించిన ఆర్థిక మద్దతు ఒక పొరపాటు అని, ఢిల్లీ విషయంలో వాషింగ్టన్ దానిని పునరావృతం చేయదని లాండౌ అన్నారు.
14వ చైనా– భారత్ యువజన చర్చల కార్యక్రమంలో పాల్గొన్న చైనా రాయబారి దేశం పేరు ప్రస్తావించకుండా అమెరికాను పరోక్షంగా విమర్శించారు. కొన్ని శక్తులు చైనా–భారత్ సామరస్యంగా జీవించడాన్ని కోరుకోవడం లేదని చెప్పారు. ఈ విభేదాల నుంచి లాభం పొందాలనే ఆశిస్తున్నాయని, అందుకే చైనా ముప్పు అనే ముసుగులో వీటిని పెంచుతున్నాయని అభిప్రాయపడ్డారు. భారత్, చైనాలు తమ సొంత ప్రయత్నాల ద్వారా అభివృద్ధిని సాధించాలని, అదే సమయంలో పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని కొనసాగించాలని చెప్పారు. ఒకరి విజయానికి మరొకరు మద్దతు ఇచ్చుకోవాలని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలుగా, ప్రధాన వర్ధమాన ఆర్థిక వ్యవస్థలుగా చైనా–భారత్ సంబంధాలు ద్వైపాక్షిక పరిధిని దాటిపోయాయని అన్నారు. వీటికి ముఖ్యమైన ప్రపంచ, వ్యూహాత్మక ప్రాముఖ్యం ఉందని




అభిప్రాయపడ్డారు. "గత కొన్ని దశాబ్దాలుగా చైనా– భారత్ రెండూ అద్భుతమైన అభివృద్ధిని సాధించాయి. ఈ విజయాలు మన ప్రజల కఠోర శ్రమ, వివేకం, ప్రపంచ సహకారంతోనే సాధ్యమయ్యాయి. ఇవి ఎంతమాత్రం ఇతరుల దయ ఫలితం కాదు. చైనా– భారత్? విడదీయలేని పొరుగు దేశాలు. ఇరుపక్షాలు మంచి పొరుగు మిత్రులుగా, భాగస్వాములుగా ఉంటూ ఒకరి విజయానికి ఒకరు సహాయపడాలి. డ్రాగన్–ఏనుగు కలయికను సాకారం చేసుకోవడమే సరైన ఎంపిక అవుతుంది. అయితే, చైనా– భారత్? సామరస్యంగా జీవించడాన్ని కొందరు ఇష్టపడరు. వారు ఉద్దేశపూర్వకంగా మన మధ్య ఉన్న విభేదాలను పెంచి పోషిస్తుంటారు. 'చైనా ముప్పు' అనే పదాన్ని అతిగా ప్రచారం చేస్తూ మన రెండు దేశాల మధ్య ఉన్న విభేదాల నుంచి లాభం పొందాలని ఆశిస్తున్నారు. ఇలాంటి సంక్లిష్ట, మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో యువత స్వతంత్రంగా ఆలోచించి వారి అబద్ధపు ప్రచారాల నుంచి బయటకు రావాలి."
"కజాన్, టియాంజిన్‌లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీల మధ్య జరిగిన సమావేశాల తర్వాత చైనా– భారత్ సంబంధాలు పునఃప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఇరు దేశాల సంబంధాలు అభివృద్ధికి చేరుకున్నాయి. వివిధ రంగాల్లో పరస్పర సహకారంతో సానుకూల పురోగతి సాధించాయి. భవిష్యత్తులో చైనా–భారత్ సంబంధాల అభివృద్ధికి కేవలం మన నాయకుల వ్యూహాత్మక మార్గదర్శకత్వం మాత్రమే కాకుండా, ఇరు దేశాల ప్రజల మధ్య పరస్పర అవగాహన కూడా అవసరం."అని షు ఫీహాంగ్ అభిప్రాయపడ్డారు.
"అస్థిరతలతో కూడిన ప్రపంచంలో ఏకపక్షవాదం, సంరక్షణవాదం పెరుగుతున్నాయి. ఆధిపత్యవాదం, అధికార రాజకీయాలు ప్రబలి ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. గ్లోబల్ సౌత్‌లో ముఖ్య సభ్యులుగా ఉన్న చైనా, భారత్? ఈ విషయంలో సమన్వయంతో బలోపేతం చేసుకోవాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను సంయుక్తంగా పరిరక్షించాలి. గ్లోబల్ సౌత్‌ను మరింత అభివృద్ధి దిశగా నడిపించాలి. శాంతియుత సహజీవనం, పరస్పర అభ్యసనం అనే విధానాన్ని మనం ముందుకు తీసుకువెళ్లాలి. ప్రపంచం తిరిగి అరాచక పాలనలోకి జారిపోకుండా నిరోధించాలి." అని షు ఫీహాంగ్ చెప్పారు.

# రష్యా నుంచి ఐదు ఎస్-400లు, 60 సైనిక రవాణా విమానాలు

ఐదు రష్యన్ ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థలు, 60 మధ్యతరహా సైనిక రవాణా విమానాల కొనుగోలు ప్రతిపాదనలకు భారత రక్షణ శాఖకు చెందిన అత్యున్నత నిర్ణయాధికార సంస్థ డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) ఆమోదం తెలిపింది. రక్షణ దళాల పోరాట సామర్థ్యాన్ని పెంచేందుకు మొత్తం రూ.2.38 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ఈ కొనుగోళ్లు చేసేందుకు అనుమతులను మంజూరు చేసింది. శుక్రవారం రోజు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన డీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థలు, సైనిక రవాణా విమానాలను కొంటామనే సమాచారాన్ని భారత రక్షణ శాఖ ధ్రువీకరించినప్పటికీ, ఎన్నెన్ని కొనుగోలు చేయనున్నారు అనే దానిపై క్లారిటీని ఇవ్వలేదు.

**రక్షణశాఖ ప్రకటనలోని కీలక అంశాలు ఇవే!**

శుక్రవారం జరిగిన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) సమావేశంలో తీసుకున్న నిర్ణయాల వివరాలతో రక్షణ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.
భారత వాయుసేన కోసం మధ్య తరహా రవాణా విమానాల కొనుగోలుకు డీఏసీ పచ్చజెండా ఊపింది.
ఏఎన్32, ఐఎల్76 రకాల పాత తరం సైనిక రవాణా విమానాల స్థానంలో అధునాతన మధ్య తరహా రవాణా విమానాల కొనుగోలుకు అనుమతి లభించింది.
ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థల కొనుగోలు, రిమోట్‌గా నడిపించే స్ట్రైక్ విమానాల కొనుగోలు, ఎస్‌యూ–30 ఏరో ఇంజిన్ భాగాల పునరుద్ధరణ కోసం ప్రతిపాదనలకు డీఏసీ ఆమోదం తెలిపింది.
శత్రుదేశాల దీర్ఘ శ్రేణి వైమానిక దాడులను ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థలు ఎదుర్కొంటాయి.
రిమోట్‌గా నడిపించే స్ట్రైక్ విమానాలు ఎదురుదాడి, సమన్వయ వైమానిక కార్యకలాపాలకు ఉపయోగపడతాయి. స్టెల్త్ ఇంటెలీజెన్స్, నిఘా, గూఢచార కార్యకలాపాలకు వీటిని వాడొచ్చు.
సుఖోయ్ – 30 ఏరో ఇంజిన్ విమానాలు, వాటి విడిభాగాల పునరుద్ధరణ చేయిస్తే ఆయా విమానాల సేవా కాలం మరింత పెరుగుతుంది.
భారత సైన్యం కోసం ఎయిర్ డిఫెన్స్ ట్రాక్డ్ సిస్టమ్, ఆర్మర్డ్ పియెర్సింగ్ ట్యాంక్ అమ్యూనిషన్, హై కెపాసిటీ రేడియో రిలే, ధనుష్ గన్ సిస్టమ్, రన్ వే ఇండిపెండెంట్ ఏరియల్ సర్వైలెన్స్ సిస్టమ్‌లను కొనేందుకు డీఏసీ ఆమోదం తెలిపింది.
ఎయిర్ డిఫెన్స్ ట్రాక్డ్ సిస్టమ్ అనేది లైవ్‌లో ఎయిర్ డిఫెన్స్ కంట్రోల్, రిపోర్టింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. హై కెపాసిటీ రేడియో రిలే అనేది నమ్మదగిన, కచ్చితమైన కమ్యూనికేషన్‌లకు ఉపయోగకరంగా ఉంటుంది.
ధనుష్ గన్ సిస్టమ్ అనేది అన్ని రకాల భూభాగాలలో ఎక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేదించే విధ్వంసక శక్తిని, కచ్చితత్వాన్ని కలిగి ఉంటుంది. ఇది భారత ఫిరంగి దళాల సామర్థ్యాలను పెంచుతుంది.
రన్‌వే స్వతంత్ర వైమానిక నిఘా వ్యవస్థ అనేది సైనిక యూనిట్లకు నిఘా సామర్థ్యాలను అందిస్తుంది.
ఆర్మర్డ్ పియెర్సింగ్ ట్యాంక్ అమ్యూనిషన్ అనేది యుద్ధ ట్యాంక్‌లోని మందుగుండు సామగ్రి శక్తిని మరింత పెంచుతుంది.



**ఆపరేషన్ సిందూర్ వేళ ఎస్–400 సత్తా**

2025 మే 7 నుంచి 10 వరకు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌పై భారత సైన్యం ఆధిపత్యాన్ని చలాయించడానికి ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థ ఎంతో దోహదం చేసింది. దీంతో ఆపరేషన్ సిందూర్ ముగిసిన కొన్ని నెలల తర్వాత భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. అదనంగా ఇంకో ఐదు ఎస్–400లను కొనాలని డిసైడ్ చేసింది. అంతకుముందు 2018 సంవత్సరంలోనూ 5 బిలియన్ డాలర్లతో ఐదు ఎస్–400 వ్యవస్థల కోసం రష్యాకు భారత్ ఆర్డర్లు ఇచ్చింది. ఎస్–400లను కొంటే, కౌంటరింగ్ అమెరికాస్ అడ్వర్సరీస్ త్రూ శాంక్షన్స్ యాక్ట్ (జూూబూూ) ద్వారా ఆంక్షలను విధిస్తామని అమెరికా హెచ్చరించినా ఆనాడు భారత్ పట్టించుకోలేదు. ఇప్పటికే మూడు ఎస్–400 స్క్వాడ్రన్‌లను భారత్‌కు రష్యా అందించింది. ఇంకో రెండు ఎస్–400 స్క్వాడ్రన్‌లు భారత్‌కు అందాల్సి ఉంది. ఈ తరుణంలో మరో ఐదు ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థలను కొనేందుకు భారత్ సిద్ధం కావడం గమనార్హం. గతంలో ఎస్–400లను కొన్నప్పుడు అమెరికా ఆంక్షల బెదిరింపులను భారత్ లెక్కచేయలేదు. దీనితో అమెరికా ఆంక్షల ఊసెత్తలేదు. కనుక ఇకపైనా అలాంటి సమస్య తలెత్తకపోవచ్చని భారత్ అంచనా వేస్తోందని పరిశీలకులు అంటున్నారు.

**మరో 60 సీ–130 జే సూపర్ హెర్క్యులస్ విమానాలు**

భారత వాయుసేన ఇప్పటికే పన్నెండు సీ–130 జే సూపర్ హెర్క్యులస్ సైనిక రవాణా విమానాలను వినియోగిస్తోంది. శుక్రవారం డీఏసీ ఆమోదం లభించడంతో త్వరలో మరో 60 సీ–130 జే సూపర్ హెర్క్యులస్ విమానాలను కొంటారని తెలుస్తోంది. వీటిలో 12 విమానాలను ఎగరడానికి సిద్ధంగా ఉన్న (ఫ్లై అవే) స్థితిలో కొంటారు. మిగతా 48 విమానాలను భారతదేశంలోనే ఉత్పత్తి చేయనున్నారు. ఈ రకం విమానాలను భారత్‌కు విక్రయించేందుకు లాక్‌హీడ్ మార్టిన్(అమెరికా), ఎంబ్రాయర్ (బ్రెజిల్), ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ (ఐరోపా) పోటీ పడుతున్నాయి. సీ–130 జే సూపర్ హెర్క్యులస్ విమానాలను లాక్‌హీడ్ మార్టిన్, కేసీ – 390 విమానాలను ఎంబ్రాయర్, ఎ–400ఎం విమానాలను ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ తయారు చేస్తున్నాయి.

**ఏకంగా 503 ప్రతిపాదనలకు ఆమోదం**

2025–26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల కొనుగోళ్లకు సంబంధించిన రూ. 6.73 లక్షల కోట్లు విలువైన 55 ప్రతిపాదనలకు డీఏసీ ఆమోదం తెలిపింది. ఇప్పుడు రూ. 2.28 లక్షల కోట్లు విలువైన ఇంకో 503 ప్రతిపాదనలకు సంబంధించిన మూలధన సేకరణ ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఈ లెక్కన కొనుగోళ్ల కోసం రక్షణ శాఖ ఇప్పటివరకు ఇచ్చిన ఆమోదాల సంఖ్య, సంతకాలు చేసిన మూలధన ఒప్పందాల సంఖ్య ఈ ఆర్థిక సంవత్సరంలోనే చాలా ఎక్కువగా ఉంది.

# పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్- గ్లోబల్ సౌత్‌లో ఇంధనం, ఎరువులు, ఆహార భద్రతపై జైశంకర్ ఆందోళన

పశ్చిమాసియా సంక్షోభంపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ ఘర్షణల వల్ల గ్లోబల్ సౌత్‌లో తలెత్తుతున్న ఇంధనం, ఎరువులు, ఆహార భద్రత వంటి అనిశ్చితులపై ఆందోళన వ్యక్తం చేశారు. మరింత పటిష్టమైన వాణిజ్య మార్గాలు, సరఫరా గొలుసుల కోసం పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో (ఖచీూజ) సంస్కరణలు, శాంతి పరిరక్షక కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, మానవతా సహాయ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం వంటి వాటి ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 విదేశాంగ మంత్రుల సమావేశంలో జైశంకర్ ఈ మేరకు మాట్లాడారు. పశ్చిమాసియాలో సంఘర్షణల వల్ల తలెత్తుతున్న అనిశ్చితులు, మరింత పటిష్టమైన సరఫరా గొలుసుల ఆవశ్యకతను బలపరుస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం రెండో సెషన్‌లో ఆహ్వానిత భాగస్వాములతో భారత్ –పశ్చిమాసియా– ఐరోపా ఎకనామిక్ కారిడార్ గురించి అభిప్రాయాలను పంచుకున్నానని వెల్లడించారు. ఈ మేరకు సమావేశం అనంతరం ఎక్స్‌లో జైశంకర్ పోస్టు పెట్టారు. "యూరోపియన్ యూనియన్, ఈఎఫ్‌టీఏ సభ్య దేశాలు, యూకేతో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భారత్ –పశ్చిమాసియా–



ఐరోపా ఎకనామిక్ కారిడార్ ప్రయోజనాన్ని పెంచాయి. ఈ ముఖ్యమైన కనెక్టివిటీ కార్యక్రమాన్ని సాకారం చేయడానికి లభిస్తున్న విస్తృత మద్దతు, ఉత్సాహాన్ని అభినందిస్తున్నాను. ప్రపంచ పాలనా సంస్కరణలపై జీ7 విదేశాంగ మంత్రుల సమావేశంలో మాట్లాడాను. యూఎన్ఎస్‌సీ సంస్కరణల ఆవశ్యకత, శాంతి పరిరక్షక కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, మానవతా సహాయ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం వంటి అంశాలను ప్రస్తావించాను. ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌లో ఇంధన సవాళ్లు, ఎరువుల సరఫరా, ఆహార భద్రతపై ఉన్న ఆందోళనలను ప్రస్తావించాను." అని జైశంకర్ పేర్కొన్నారు.
మరోవైపు జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం గురించి పలు విషయాలను మీడియాకు వెల్లడించారు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్. జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా ఫ్రాన్స్, కెనడా, దక్షిణ కొరియా, జపాన్, బ్రెజిల్, యూకే, జర్మనీ, ఉక్రెయిన్ దేశాల విదేశాంగ మంత్రులతో జైశంకర్ సమావేశమయ్యారని తెలిపారు. ప్రపంచ భాగస్వాములతో చర్చలు జరిపారని వెల్లడించారు. "ఈ చర్చలలో ద్వైపాక్షిక సంబంధాలతో పాటు పశ్చిమాసియా పరిణామాలపై కూడా దృష్టి సారించారు. మొదటి సెషన్‌లో జైశంకర్ ప్రపంచ పాలన సంస్కరణల గురించి మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణల ఆవశ్యకతను, శాంతి పరిరక్షక కార్యకలాపాలను క్రమబద్ధీకరించడాన్ని, మానవతా సహాయ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం గురించి జైశంకర్ ప్రస్తావించారు. ఇంధనం, ఎరువులు, ఆహార భద్రతపై గ్లోబల్ సౌత్ వ్యక్తం చేసిన ఆందోళనలను కూడా ప్రస్తావించారు. రెండో సెషన్‌లో పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల తలెత్తుతున్న అనిశ్చితులపై మాట్లాడారు. మరింత పటిష్టమైన వాణిజ్య మార్గాలు, సరఫరా గొలుసుల కోసం సభ్య దేశాలకు పిలుపునిచ్చారు." అని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. కాగా, మార్చి 26–27 తేదీల్లో ఫ్రాన్స్‌లో జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది.

## అమరావతికి చట్టబద్ధత.. ఏపీ శాసనసభ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

జరుగుతుందనే వ్యక్తులు హైదరాబాద్ నుంచి ఏడాదికి 1.05 లక్ష కోట్ల మేర వస్తున్న ఆదాయం చూడాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రాంతంగా అమరావతి ఉంటుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి. 2019లో ఒక్కఛాన్స్‌తో ప్రజావేదిక కూల్చి విధ్వంస పాలన మొదలు పెట్టారు. 30 ఏళ్లు వెనక్కు వెళ్లింది. రైతులపై ఉక్కు పాదం మోపారు, కేసులు, బూట్లు, లాఠీలతో తన్నులు, అడ్డగోలు కేసులు, కీచకపర్వం చేశారు. శాసన మండలిలో సెలెక్ట్ కమిటీతో బిల్లు పాస్ చేయాలని చూశారు. అయినా హైకోర్టు కాపాడింది. ఈ తరహా పాలన తుగ్లక్ నిర్ణయం అని, పెట్టుబడులు రావని మీడియా పెద్ద ఎత్తున రాసింది. గత పాలనలో నేను, పవన్ కల్యాణ్ సహా అంతా బాధితులమే. కూటమిగా ఏర్పడి 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. కేంద్రం రూ.15వేల కోట్లు తక్షణం అందించింది. అమరావతి పనులు రీస్టార్ట్ చేశాం. 2028కి పనులు అన్నీ పూర్తి చేసి అమరావతికి ఓ షేప్ తీసుకువస్తాం. 2027 నాటికి ట్రంక్ రోడ్లు, లేఅవుట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు పూర్తి అవుతాయి. రూ.56 వేల కోట్ల విలువైన 91 పనులు వేగంగా జరుగుతున్నాయి.
వైసీపీ బుద్ధి ఇంకా మారలేదు. అవే కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు.
రాజ్యాంగంలో రాజధాని అనే పేరే లేదంటారు. వీళ్లకు ఓ ప్రత్యేకమైన రాజ్యాంగం ఉందా? రాజారెడ్డి రాజ్యాంగాన్ని వీళ్లు అనుసరిస్తారు. దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే. ఏపీకి ఒక్కటే రాజధాని.. అది అమరావతి మాత్రమే. అదే శాశ్వతం. రాజధానిని ఎవరూ టచ్ చేయలేరు, ఇంచ్ కూడా కదలదు. రాజధానిలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాని వచ్చిన సమయంలో ఓమారు, ఆ తర్వాత మరోమారు, రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్నాను. అమరావతి ఆంధ్రప్రదేశ్ గుండె, ఆంధ్రప్రదేశ్ ఆత్మ, ఆమరావతి అందరిదీ అనేలా ఈ నగర నిర్మాణం చేస్తాం. హైదరాబాద్, అమరావతి రెండు నగరాలు అభివద్ధికి చిరునామాలుగా మారాలి. భవిష్యత్ నగరం అమరావతి, బ్లూ, గ్రీన్ నగరంగా ఇది నిర్మితం అవుతుంది. దేశం గర్వించేలా అమరావతిని నిర్మించి తీరుతాం. ఒకే రాజధాని అభివద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తాం. మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తాం, విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లు విస్తతంగా అభివద్ధి అవుతాయి. అమరావతి అజేయం, అమరావతి అద్భుతం, అమరావతితోనే తెలుగు వైభవం. ఈ తీర్మానానికి మద్దతు పలికిన అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## జగన్ హయాంలోనే అమరావతిలో రోడ్ల నిర్మాణం జరిగింది

-మొదటిపేజీ తరువాయి

ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. కూటమి నేతలు కేవలం జగన్‌ను తిట్టడానికే సమయాన్ని వృథా చేశారని ఆరోపించారు. నిజానికి జగన్ హయాంలోనే అమరావతిలో రోడ్ల నిర్మాణం జరిగిందని, ఆయనకు రాజధానిపై కోపం ఉంటే తాడేపల్లిలో ఇల్లు ఎందుకు కట్టుకుంటారని నాని నిలదీశారు. అమరావతిలో పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజధానిపైనే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంట్, విశాఖ ఉక్కుకు సొంత గనుల కేటాయింపు వంటి అంశాలపై అసెంబ్లీలో తీర్మానాలు చేయాలని కూటమి ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. అప్పుడే ప్రభుత్వానికి రాష్ట్రంపై చిత్తశుద్ధి ఉందని నమ్ముతామని స్పష్టం చేశారు.

## లాక్‌డౌన్ విధించం..

పశ్చిమాసియాలో యుద్ధంతో ఏర్పడిన పరిణామాల దృష్ట్యా దేశంలో లాక్‌డౌన్ విధించబోతున్నారనే వార్తలను ప్రధాని నరేంద్ర మోడీ ఖండించారు. లాక్‌డౌన్ విధించాలనే ఆలోచనే తమకు లేదని ప్రధాని స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్రాల ముఖ్యమంత్రులతో, లెఫ్టినెంట్ గవర్నర్లతో అత్యున్నత స్థాయి వర్చువల్ సమావేశం నిర్వహించిన మోడీ ఎల్పీజీ, పెట్రోల్, ఎరువుల కొరతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వ్యాపార స్థిరత్వం, ఇంధన భద్రతపై ఎల్జీ, సీఎంలకు కీలక సూచనలు చేసిన ప్రధాని టీమిండియాగా పనిచేసి ఈ గడ్డు కాలాన్ని అధిగమిద్దామని పిలుపునిచ్చారు. నాలుగు వారాలుగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో భారత దేశంలో నెలకొన్న పరిస్థితులపై తొలిసారి ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. కరోనా కాలంలో మాదిరిగానే ఈ కఠినమైన పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీమిండియాగా పనిచేస్తూ అధిగమిద్దామని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు. గ్యాస్, పెట్రోల్, ఎరువుల సరఫారాపై ఆరా తీసిన ప్రధాని పరస్పర సహకారం, సత్వర స్పందనతో వ్యవహరించాలని కోరారు. మార్చి ఆరంభం నుంచి యుద్ధం పర్యావసానాలను మంత్రుల బృందం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని చెప్పిన ప్రధాని ఈ సమయంలో ఆర్థిక, వాణిజ్య స్థిరత్వం.. ఇంధన భద్రతకు ప్రాధాన్యమివ్వాలని కీలక సూచనలు చేశారు. అంతర్జాతీయంగా కల్లోల పరిస్థితులు నెలకొన్న వేళ పౌరుల ప్రయోజనాలను కాపాడడం, పరిశ్రమలు, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడం చాలా ముఖ్యమని సీఎంలకు ప్రధాని స్పష్టం చేశారు.
తీర ప్రాంతాల వద్ద
వ్యవసాయ రంగం విషయంలో ముందస్తు ప్రణాళికల అవసరం ఉందని చెప్పిన మోడీ ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరత ఏర్పడకుండా చూడాలని తెలిపారు. ఎరువుల పంపిణీలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మోడీ సూచించారు. తీర ప్రాంతాలు, సరిహద్దు ప్రాంతాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని ప్రధాని సూచించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా సోషల్ మీడియాలో ప్రచారమయ్యే వందతులపై అప్రమత్తంగా ఉండాలని మోడీ తెలిపారు. ఆన్‌లైన్ మోసాలు, తప్పుడు, నకిలీ ఏజెంట్ల మీద నిఘా పెట్టాలని సీఎంలకు మోదీ సూచించారు. రెండుగంటలకు పైగా జరిగిన ఈ వర్చువల్ సమావేశంలో హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ఎన్నికలు లేని రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.

## షియా ముస్లింలపై అసిమ్ మునీర్ దురుసు వ్యాఖ్యలు-

**'మైనారిటీలపై దాడి'గా అభివర్ణించిన భారత్**

షియా ముస్లింలను ఉద్దేశించి 'ఇరాన్‌కు వెళ్లిపోండి' అని పాకిస్థాన్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ వ్యాఖ్యానించినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో భారత్ స్పందించింది. ఈ వ్యాఖ్యలు ఇస్లామాబాద్ మైనారిటీలపై వ్యవస్థాగత వేధింపుల కొనసాగింపని మండిపడింది. పాక్ ప్రభుత్వ ప్రాయోజిత వివక్ష నిరంతర ధోరణిని ఇది ఎత్తి చూపుతోందని విమర్శించింది. ఈ మేరకు దాయాది దేశంపై మీడియా బ్రీఫింగ్‌లో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వ్యాఖ్యానించారు. "షియాలనుద్దేశించి పాక్ అర్మీ చీఫ్ అసిమ్ మునీర్ చేసిన ఇటువంటి వ్యాఖ్యలు ఒక విస్తృత సంక్షోభానికి సూచిక. మునీర్ వ్యాఖ్యలపై వచ్చిన నివేదికలను మేము చూశాము. ఇటువంటి వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవి కావు. షియాలు సహా మైనారిటీలపై పాకిస్థాన్ చేస్తున్న వ్యవస్థాగత వేధింపులలో ఇవి భాగం. గత కొన్ని దశాబ్దాలుగా పాకిస్థాన్‌లో మైనారిటీ జనాభా తగ్గుతోంది. పాకిస్థాన్ ప్రభుత్వం చేతిలో మైనారిటీలు వేధింపులు, అణచివేతకు గురవుతున్నారు" అని రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

**షియాలపై మునీర్ ఘాటు వ్యాఖ్యలు**

మత నాయకులతో జరిగిన ఓ సమావేశంలో పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ రెచ్చిపోయారు. ఆ సమావేశంలో ఇరాన్‌ను అంతగా ప్రేమించేవారు పాకిస్థాన్‌ను విడిచి వెళ్లిపోవాలని వ్యాఖ్యానించారు. దీంతో మునీర్ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగింది. తాజాగా మునీర్ ఘాటు వ్యాఖ్యలపై భారత్ మండిపడింది.

# పార్టీ అభివృద్ధికి ఐకమత్యంతో కృషి చేయాలి





**- అనంతలో ఘనంగా వైసీపీ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ వేడుకలు**

**- అనంత వెంకట్రామిరెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు**

**అంకుశం న్యూస్అనంతపురం, మార్చి 28 :** అనంతపురం జిల్లాలో వైఎస్ఆర్సిపి అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు అందరూ ఐకమత్యంతో కృషిచేసి మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకొనేందుకు కృషి చేయాలని వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు . నంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద ట్రేడ్ యూనియన్ జిల్లా, నగర అధ్యక్షులు ఓబిరెడ్డి, మార్కెట్ ఖాజా ల ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్సీపీ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ వేడుకలు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పి చైర్పర్సన్ గిరిజమ్మ, మాజీ మేయర్ వసీం, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కొర్రపాడు హుసేన్ పీరా, రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి వారు జెండా ఆవిష్కరించి కేట్ చేశారు.అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూలి వైఎస్ఆర్సీపీ అనే పేరులోనే శ్రామిక శక్తి ఉంది.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఏర్పడిన ట్రేడ్ యూనియన్ పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో పోరాటాలు చేసింది. అన్నారు రాష్ట్ర విభజన తర్వాత 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ పాలనలో కార్మిక వర్గాల పక్షాన వైఎస్ఆర్సీపీ ట్రేడ్ యూనియన్ నిలిచింది. 2019లో వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చాక కార్మికుల శ్రేయస్సుకు కృషి చేశారు. ఐదేళ్ల పాటు కార్మిక లోకానికి అండగా నిలిచాం. అని వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే ఆశ వర్కర్లకు రూ.3 వేల నుంచి రూ.10 వేలు చేశాం. ఒకే సారి వేతనాన్ని 300 శాతం పెంచిన ఘనత మన నాయకుడు జగన్‌ది. అని అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు. డ్వాక్రా సంఘాల్లో పని చేసే యానిమేటర్లు, బుక్ కీపర్లకు రూ.10 వేలు గౌరవ వేతనం అందించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే. వైసీపీ పాలనలో వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేశాం. అని వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాకే పారిశుద్ధ్య కార్మికుల వేతనాన్ని రూ.18 వేలు చేశాం. ఔట్ సోర్సింగ్ కార్మికుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిది. అని వెంకటరామిరెడ్డి అన్నారు

# దేశ భద్రతకు యువత ఆలోచనలు భాగం కావాలి





**- "అనంతపురం పోలీస్ ఏఐ హ్యాకథాన్ 2026" గ్రాండ్ ఫినాలే**

**- జిల్లా ఎస్పీపి.జగదీష్**

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం మార్చి 28 :**దేశ భద్రతకు నేటి యువత ఆలోచనలు భాగం కావాలని దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనిటెక్నాలజీ అనేది ఒక శక్తివంతమైన ఆయుధం. దానిని ప్రజల రక్షణ/ భద్రత కోసం మరియు వ్యవస్థల బలోపేతం కోసం వాడినప్పుడే దానికి సార్థకత లభిస్తుందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో అనంతపురం పోలీస్ ఏఐ హ్యాకథాన్ 2026 గ్రాండ్ ఫినాలే నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ ప్రారంభించి పాల్గొన్న ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధస్సు (Artificial Intelligence) రంగంలో విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించడం, కొత్త ఆలోచనలను వెలికి తీసుకోవడమే ఉద్దేశ్యంగా రాష్ట్రంలో మొదటిసారిగా అనంతపురం జిల్లాలో పోలీసుశాక ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ హ్యాకథాన్ లో సుమారు 1000 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. వీరందరికీ ?డ్యూటీ రోస్టర్ జనరేటర్,?బహుభాషా ఏఐ ఆధారిత ఫిర్యాదుల పోర్టల్, ?చేతితో రాసిన పత్రాలను గుర్తించే ఏఐ ఓసిఆర్ (ాజ=) వ్యవస్థ, తదితర ఐదు టాపిక్స్ పై పిపిటిలు, యాప్ లు రూపొందించడంలో ఆన్లైన్ పోటీలు ఇదివరకే నిర్వహించడం జరిగిందన్నారు. వీరిలో సుమారు 40 టీమ్స్ ను మెరుగైన టీమ్స్ గుర్తించి ఈరోజు గ్రాండ్ ఫినాలే నిర్వహించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిటెక్ విద్యార్థులు చాలా ప్రాంతాలలో నుండీ ఇక్కడికి రావడం జరిగిందని....సామాజిక బాధ్యతగా ...కోడింగ్ చేయడం లేదా యాప్‌లు తయారు చేయడమే కాకుండా సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారాలు కనుగొనడమే నిజమైన విజయమని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు . ముఖ్యంగా పోలీసింగ్ వ్యవస్థలో ఏఐ (ూ×) పాత్ర రాబోయే రోజుల్లో చాలా కీలకం కానుందన్నారు. ఉద్యోగాల కోసం కాకుండా కొత్త ఆవిష్కరణలు (×అఅశీజ్ఞఅశీఅం) చేసే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మీ ఆలోచనలు రేపు దేశ భద్రతలో భాగం కావాలని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి శ్రీ అశ్విన్ మణిదీప్ గారు, INCRUXAI ప్రతినిధులు యశ్వంత్ , కీర్తిరాజు, సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో బిక్కవోలు మండలంలో సర్పంచ్ లకుఘన సత్కారం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** :బిక్కవోలు మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామ సర్పంచులను ఎంపీపీ తేతలి సుమ సూర్యచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సర్వసభ సమావేశం ఎంపీపీ తేతలి సుమ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఇటీవల మృతి చెందిన బలబద్రపురం గ్రామ సర్పంచ్ బుంగ రామారావు రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులు అర్పించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జరుగుతున్న నివేదికలను వివరించారు. సభ్యులు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం ఎంపీపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమలను తెలియజేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులు చెప్పే సమస్యలను పరిష్కరించే దిశగా తీసుకువెళ్లాలన్నారు. అనంతరం వచ్చే నెల రెండో తేదీతో ముగిస్తున్న సర్పంచులను బిక్కవోలు సర్పంచ్ సుమలత, పందలపాక సర్పంచ్ సబ్బారపు పద్మావతి, పూలపల్లి సర్పంచ్ బండారు రమ్య, ఆరికరేవుల రెడ్డి నాగ వేణి, తోస్సిపూడి కొవ్వూరు సీతారత్నం, కొమరిపాలెం సర్పంచ్ వాసంశెట్టి రవికుమార్ తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీమతి జుత్తుక సూర్య కుమారి, బిక్కవోలు మండల ప్రత్యేక అధికారి శ్రీమతి తోట శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శ్రీమతి కర్రీ సత్య గౌరీ,రాష్ట్ర ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి బేర వేణమ్మ ,శ్రీ పల్లి వాసు,చౌదరి,శ్రీ గొర్రెల త్రిమూర్తులు, రెడ్డి శ్రీనివాస్, తేతలి సూర్యచంద్ర రెడ్డి, కర్రీ శ్రీనివాసరావు, ఎన్డీఏ నాయకులు ప్రజాప్రతినిధులు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధతతో భావితరాలకు భరోసా

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**అంకుశం ప్రతినిధి అమరావతి : మార్చి 28:** ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయించడం అభినందించదగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 33 వేల ఎకరాలు సేకరించడం చరిత్రలో మొట్టమొదటిసారన్నారు. ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యమని కొనియాడారు. అమరావతికి స్వాగతిస్తున్నానని, ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని మభ్యపెట్టి, అధికార గర్వంతో మూడు ముక్కలాట ఆడుతూ ప్రజలను భయభ్రాంతులకు, గందరగోళాలకు గురిచేశారని జగన్ పై మంత్రి సవిత మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధతకు శనివారం నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తీర్మానానికి మద్దతుగా ఆమె మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత అప్పులతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు ప్రమాణా స్వీకారం చేసిన రోజున లోటు బడ్జెట్ తో పాటు కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా లేవన్నారు. సమర్థవంతమైన నాయకత్వంలో ఏపీ 2014-19 మధ్య కాలంలో అభివృద్ధి పథం వైపు దూసుకెళ్లిందన్నారు. సీమాంధ్ర ప్రజల నూతన రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు ఎంపిక చేసినప్పుడు ప్రపంచం నలుమూలల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయన్నారు. సీఎం చంద్రబాబు పిలుపునకు స్పందిస్తూ...రాజధాని నిర్మాణానికి ఆ ప్రాంత రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు అందజేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ లో భూములు సేకరించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. చరిత్రలో ఎక్కడా ఇలా ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూములు సేకరించిన దాఖాలాల్లేవన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా అమరావతికి శంకుస్థాపన జరిగిందన్నారు. ఆయన దేశంలో ముఖ్యమైన నదుల్లో జలాలు, పుణ్యక్షేత్రాలకు చెందిన మట్టిని అందజేసి అమరావతి నిర్మాణానికి అందజేసి దీవెనలు అందజేశారన్నారు.

**తీర్మానంతో భావితరాలకు భరోసా**

అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీ తీర్మానం అభినందించదగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని మంత్రి సవిత తెలిపారు. నవ్యాంధ్ర ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందని, ముఖ్యంగా పెట్టుబడిదారుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. అమరావతి నిర్మాణంపై మాట చెప్పడమే చేసి చూపుతున్నారు సీఎం చంద్రబాబును కొనియాడారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి ప్రాణ త్యాగాలు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహాన్ని ఇటీవల ఆవిష్కరించుకున్నామని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉండేలా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నారని తెలిపారు. ఒకవైపు అమరావతి రాజధానిని నిర్మిస్తూనే, మరో వైపు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలను కూడా సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రాంతాల వారీగా హార్టీకల్చర్ హబ్, సిరికల్చర్ హబ్, పారిశ్రామిక హబ్, టెక్స్ టైల్స్ హబ్, లాజిస్టిక్స్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాజధాని ప్రాంతం సంపద సృష్టించడమే కాకుండా ఉద్యోగాల కల్పనకు కీలకం కానుందన్నారు.

## హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్




**అంకుశం న్యూస్ హిందూపూర్ మార్చి 28 :**శ్రీ సత్య సాయి జిల్లా హిందూపూర్ నియోజకవర్గంలోని హిందూపూర్ పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు .స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని శనివారం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

ఓపి విభాగం, ఐపి వార్డులను సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడారు. మందుల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు శుభ్రంగా ఉండాలని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.

వైద్యులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించి, విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని సూచించారు.స్కానింగ్, ల్యాబ్ పరీక్షలు సకాలంలో నిర్వహించి నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో ఎటువంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో ఆసుపత్రి డిసిహెచ్ఎస్ అధికారి మధుసూధన్ , సూపరింటెండెంట్, వైద్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అనంత లో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం





**అంకుశం న్యూస్అనంతపురం, మార్చి 28 :** అనంతపురం కలెక్టరేట్ లో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రతి నెల నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా మార్చి నెల మూల విభజన ఊ వ్యర్థరహిత జీవనశైలులు అనే థీమ్ తో కార్యక్రమం నిర్వహించగా, ఇందులో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం అవరణాన్ని శుభ్రం చేశారు. కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులందరిచేత "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ప్రతిజ్ఞను డిఆర్ఓ చేయించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మలోలమాట్లాడుతూ హోమ్ కంపోస్టింగ్ ను ప్రోత్సహించాలని, రోజా పారిశుధ్య సిబ్బందికి మీ ఇంటిలోని చెత్తను తడిచెత్త-పొడిచెత్తగా వేరుచేసి అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ని శుభ్రం చేస్తున్నామన్నారు. మన దేహాన్ని ఎలా అయితే శుభ్రం చేసుకుంటామో అలాగే మీ కార్యాలయం ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ లలో, తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, గతవారం పండుగ నేపథ్యంలో ఈనెల నాల్గవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ డిటి జయశ్రీ, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామ పంచాయతీ పాలకవర్గ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** రాజకీయాల్లో విలువలు విశ్వసనీయత అత్యంత విలువైన ఆస్తులని మాజీ శాసనసభ్యులు, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులుగా విజయం సాధించిన సర్పంచులు, పంచాయతీ పాలకమండలి సభ్యుల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగియనున్న తరుణంలో, వారు పార్టీ పట్ల, ప్రజల పట్ల చూపిన అంకితభావానికి గుర్తుగా "విశ్వసనీయతకు కృతజ్ఞతాభివందనం" పేరుతో వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ ముంగి గంగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తి సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యి ఈసందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ..గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో మారిన రాజకీయ పరిస్థితుల్లో అనేక ఒత్తిడులు, ప్రలోభాలు మరియు బెదిరింపులు ఎదురైనప్పటికీ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ వెంటే నడిచిన ప్రజాప్రతినిధుల ధైర్యాన్ని అభినందించారు. అలాగే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎంతో సహకారం అందించిన సచివాలయ సిబ్బందికి మరియు వాలంటీర్లకు ధన్యవాదాలు తెలుపుతూ వీరందరి విశ్వసనీయతను గౌరవించుకోవడం తమ బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ముందుగా రంగంపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులను ఈ వేదికపై ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.

# ఇళ్లల్లోనే చెత్తను వేరు చేసి ఇవ్వండి

- పాలవాయి గ్రామంలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"
- : కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్







**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 28 :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం లోనికళ్యాణదుర్గం మండలంలోని పాలవాయి గ్రామంలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించగా, ఇందులో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జడ్పి సిఈఓ జి.శివ శంకర్, డిపిఓ టి.నాగరాజ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధికారులు మరియు గ్రామ ప్రజలతో కలిసి గ్రామ పంచాయతీ ఆఫీస్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చలివేంద్రంను ప్రారంభించారు. ఇందులోభాగంగా గ్రామ పంచాయతీ నుంచి సభా స్థలం వరకు ర్యాలీగా వెళ్ళి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

- ఈ సందర్భంగా ఓ ఆనంద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థులు తమ ఇళ్లలోనే చెత్తను తడి -- పొడి వేరు చేసి ఇవ్వడం అలవాటు చేసుకునేలా ప్రోత్సహించడమే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.

- జిల్లాలోని ప్రజలకి త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు. గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా సంబంధిత సమస్యలు ఎదురైన పక్షంలో గ్రామ మరియు మండల స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షములో, ప్రజలు నేరుగా ఫోన్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సంప్రదించగలరని, జిల్లా పంచాయతీ అధికారి వారి కార్యాలయ సిబ్బంది బి.మదన్ మోహన్ ఫోన్ నంబర్ 9550480972 కు ప్రజలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సంప్రదించాలన్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేసి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

- ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం సందర్శించి వాటి ఉపయోగాలు, వాటిని వాడుకోవాల్సిన విధి విధానాలను ప్రజలకి తెలియచేశారు. అలాగే ప్రజలు అందరూ ప్రతి ఇంటిముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**వర్లి గ్రామ పంచాయతీలో స్వామిత్వ సర్వే పరిశీలన**

- అలాగే జిల్లాలో స్వామిత్వ సర్వేకు సంబంధించి కళ్యాణదుర్గం మండలంలోని వర్లి గ్రామ పంచాయతీలో స్వామిత్వ సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్వామిత్వ సర్వే ఎలా జరుగుతుందో ప్రజలకి వివరించి, స్వామిత్వ సర్వే సక్రమంగా కొనసాగాలని జిల్లాలోని అందరు పంచాయతీ కార్యదర్శులును మరియు జిల్లాలోని అందరూ మండల సర్వేయర్స్ ను మరియు గ్రామ సర్వేయర్స్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శి అలివేలమ్మ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పప్పూరి నారాయణ చారి సేవలు చిరస్మనీయం

- జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్





**అంకుశం న్యూస్అనంతపురం, మార్చి 28:** స్వాతంత్ర ఉద్యమంలో సరస్వతి పుత్రుడైన డా.పద్మశ్రీ పుట్టపర్తి పప్పూరు నారాయణాచార్యులు చేసిన సేవలు చరిత్రలో చిరస్మనీయంగా నిలుస్తాయని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కీ "శే" నారాయణ చార్యులు జయంతి వేడుకలుయువజన సంక్షేమం, ఆన్ సెట్ మరియు టూరిజం శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ పుట్టపర్తినారాయణచార్యులు బహుభాషా కోవిదుడని, వీరు జాతికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. ఆనాడు భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులు పాల్గొనడం జరిగిందని అందులో పుట్టపర్తి నారాయణాచార్యులు కూడా తనదైన శైలిలో దేశస్వాతంత్రం కోసం తన వంతుగా సేవలందించి కీలక పాత్ర వహించారన్నారు. 1914 సంవత్సరం మార్చి 28న మన అనంతపురంజిల్లాఅనంతపురం మండలంలోని చియ్యేడు గ్రామంలో తండ్రి శ్రీనివాసాచార్యులు తల్లి కొండమ్మ అనే ఆదర్శ దంపతులకు జన్మించడం జరిగిందన్నారు. తల్లి గొప్ప సంస్కృత ఆంధ్ర పండితురాలు అయిన నేపథ్యంలో పప్పూరి సాహిత్యం పట్ల ఆకర్షితులై అనేకరచనలు రచించారన్నారు. శ్రీకృష్ణదేవరాయల రాజ గురువు కాగా తిరుమల తాతాచార్యుల వంశం వారిద న్నారు. అంతేగాకతాతాచార్యులు గొప్ప శాస్త్ర పండితుడని ఆ వంశస్థులు పుట్టపర్తి లోని చిత్రావతి తీరంలో ఉండడంవల్ల ఇంటిపేరు పుట్టపర్తి అయినట్లు చరిత్ర ద్వారాతెలియ వచ్చిందన్నారు నారాయణ చార్యులు చిన్న వయసులోనే భారతం, భాగవతం, పురాణాలతో పాటు సంగీతం కూడా నేర్చుకున్నట్లు తెలిపారు ముఖ్యంగా వదరుబోతు రచనలతో స్వాతంత్ర ఉద్యమంలో సాహితీ రంగానికి రామాచార్యులు చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు. మునిసిపల్ చైర్మన్, ఎమ్మెల్యేగా, సింహాచలం దేవస్థానం బోర్డు నెంబర్ గా సేవలందించారని డాక్టర్ నీలం సంజీవరెడ్డి, కల్లూరు సుబ్బారావు బళ్లారి రాఘవ లాంటి ప్రముఖులతో ఉన్న అనుబంధాన్ని జాయింట్ కలెక్టర్ గుర్తు చేశారు. 1990 సెప్టెంబర్ 1న పప్పూరి నారాయణ చార్యులు స్వర్గస్తులయ్యారన్నారు. జాతికి ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు ఆయన జయంతిని నిర్వహించుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మాలోల డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి శైలజ , జిల్లా టూరిజం అధికారి జయకుమార్ ,ఆన్ సెట్ ఇంచార్జి మేనేజర్ సి.శ్రీనివాసులు , యువజన సంక్షేమ శాఖ సూపరిటండెంట్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి

APWJU
ANDHRA PRADESH WORIKING JOURNLIST UNION






- శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం
- అనంతపురం 29 న ఉదయం9 నుంచి మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ నందు జర్నలిస్టుల కు ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభమవుతుంది
- మచ్చా రామలింగారెడ్డి
- రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 28:** రేపు ఆదివారం సత్య సాయి అనంతపురం జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ గారి సౌజన్యము సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 29 వ తారీకున ఆదివారం అనంతపురం నగరంలోని మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ నందు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో కంటి శిబిరం జరుగుతుంది రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. అనంతపురం ప్రెస్ క్లబ్ లో జరగాల్సిన ఉచిత కంటి వైద్య శిబిరం మదన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి మార్చడమైనది జర్నలిస్టులందరూ గమనించగలరు .వర్కింగ్ జర్నలిస్టులందరూ నేరుగా విద్యుత్ నగర్ 80 అడుగుల రోడ్డులో గల మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ లో ఉదయం 9 గంటల నుంచికార్యక్రమం జరుగుతుంది ఉచిత కంటి శిబిరం జరుగుతుంది. నేరుగా హాస్పిటల్ కి వచ్చి చెక్ చేసుకోగలరు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావలెను వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు





జిల్లాలోనివర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని మచ్చా రామలింగా రెడ్డి తెలిపారు

## ?మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**రాప్తాడు, అంకుశం న్యూస్ మార్చి 28:** మండల పరిధిలోని మరూరు గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యురాలు బుడగ లక్ష్మీదేవి అనివార్య కారణాలతో మృతి చెందడం పట్ల ధర్మవరపు మురళి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆమె మరణవార్త తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి బాధితురాలి కుటుంబానికి తనవంతుగా..అండగా ఉండేందుకు అంతిమ సంస్కారాల నిమిత్తం రూ. 1,0000 నగదును కుటుంబ సభ్యులకు నాయకుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్మీదేవి కుటుంబానికి టీడీపీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అందే ప్రతి సంక్షేమ పథకం ఆ కుటుంబానికి సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు మరూరు గోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్లమూడి మేనకా దేవి, వడ్లమూడి కేశవ, డీలర్ నారాయణస్వామి, చీర్ల వెంకటేష్, కడితి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడే టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు!




**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 28:** ఆదివారం తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో గల తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులందరూ ఆయా గ్రామ/వార్డు లలో రేపు ఉదయం8:30 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మై టిడిపి యాప్ లో అప్లోడ్ చేయవలసిందిగా అందరికీ కోరుకుంటున్నాం.అదేవిధంగా గ్రామ/వార్డులలో జెండా ఆవిష్కరణ ముగిసిన అనంతరం రేపు ఉదయం 9:30 గంటలకు ప్రతి ఒక్కరు గాంధీనగర్ లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాల్సిందిగా కోరుచున్నాము పార్టీ కార్యాలయంలో గౌరవనీయులు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ, మరియు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించు కార్యక్రమం,మరియు సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం జరుగును. కావున ఈ కార్యక్రమములను విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరూ విధిగా పచ్చ చొక్కా మరియు కండువా తప్పక ధరించి రావలెను.రేపు ఉదయం 9:30 గంటలకు పట్టణంలో గల గాంధీనగర్ సర్కిల్ వద్దకు ప్రతి ఒక్కరూ చేరుకోవాల్సిందిగా అందరికీ పేరుపేరునా విజ్ఞప్తి చేసారు. తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవశీ వేడుకలు విజయవంతం చేయాలని రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, నీలయ్య గారి ఫణి కుమార్, శ్రీ శైలం పురుషోత్తం గౌడ్,మీడియా ప్రతినిధి కిరోసిన్ పోతలయ్య, నాగూర్ ఉమర్, అంబటి సనత్,కేసీగాళ్ల శ్రీ నివాసులు,కత్తుల బాబ్జి, శ్రీ మతి సునీత సాకే మద్దిలేటి, తదితరులు పిలుపు నిచ్చారు.

## ప్రతి పట్టణం, ప్రతి గ్రామంలో

# తెలుగుదేశం జెండా ఎగరాలి

- తెలుగుదేశం పార్టీ శ్రేణులకు సూచించిన టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు




**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 28:** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రతి పట్టణం, ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ జెండా ఎగరాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు శ్రేణులకు సూచించారు. ఈనెల 29న టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. అన్ని చోట్ల జెండా దిమ్మెలు ఏర్పాటు చేయాలన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కి నివాళులర్పించడంతో పాటు 44ఏళ్లలో తెలుగు రాష్ట్రాలకు పార్టీ అందించిన సేవా కార్యక్రమాల్ని వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు , యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పూల నాగరాజు సూచించారు.

## గణపతి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలోన్న మాజీ ఎంపీ చింతా అనురాధ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 28:** అమలాపురం బండివారిపేట 30 వార్డులో జరిగిన శ్రీశ్రీశ్రీ ఆది గణపతి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి చింతా అనురాధ ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను , గొవ్వల రాజేష్ ,మట్టపర్తి నాగేంద్ర ,దొమ్మేటి రాము , దొంగ చిన్న ,చెల్లుబోయిన నాని ,పద్మ , సాయి, దొంగ బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## వేణుగానాలంకారంలో శ్రీ రామచంద్రమూర్తి అభయం





**అంకుశం న్యూస్ కడప మార్చి 28:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం వేణుగానాలంకారంలో స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 11 గంటలకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.